# ఎవడు మనిషీ?

మంచుకప్పిన కొండశిఖరం
ఎక్కలేనిక ఎదురుగాడ్పులు
చెప్పిరాదుగ చేటుకాలం
లోయదాగిన ఎముకలెన్నో!

ఒక్క కిరణం నక్కి చూడదు
ఉడుకు నెత్తురు పారుటెప్పుడు?
కునుకు పట్టదు నడుమ కలలో
వెంబడించే ఆవలాంచీ

ఉన్ని దుస్తుల కెన్ని కంతలు
చేయి చాచిన అందు చుక్కలు
ఊపిరేమో ఎగసి తన్నును
ఉన్నచోటే నిలవ గలమా?

గడ్డి మొలవని పాడు ఎత్తులు
హిమము తుడవని గడ్డువాలులు

మేను వాల్చిన నీటి కొలనులు

తమ్ము తామే చూసుకొనవా?

మానుపట్టని మొండి గాయం

ఆనుపానులు ఎరుగలేమే

ఏది గెలుపూ? ఏది ఓటమి?

ఎవడు మనిషీ? ఎవడు షెర్పా?

10.12.95